తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
6 అక్టోబర్ 2025
పేజీలు : 08





### శ్రామిక మహిళల హక్కుల సాధన కోసం

## పోరాటం చేస్తాం

- కనీస వేతనాల చట్టం అమలు చేయాలి
- కాగజ్ నగర్ లో సిఐటియు భారీ ర్యాలీ
- రాష్ట్ర 5 వ మహాసభలో జాతీయ కోశాధికారి సాయిబాబు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 5 (జనం సాక్షి) : దేశంలో సంఘటిత, అసంఘటిత శ్రామిక మహిళల హక్కుల సాధన కోసం సిఐటియు పోరాటం చేస్తూనే ఉంటుందని అఖిలభారత సిఐటియు ట్రేడ్ యూనియన్ జాతీయ కోశాధికారి సాయిబాబు అన్నారు. ఆదివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని వినయ్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో 2 రోజులపాటు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మహిళా శ్రామిక 5వ మహాసభలకు ముఖ్య అతిథిగా సాయిబాబు హాజరై ప్రసంగించారు.

వార్త మెయిన్ 7లో



## కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

- ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి
- కాంగ్రెస్ బాకీపడ్డ హామీలపై ఇంటింటికి అవగాహన కల్పించాలే
- 6 గ్యారంటీల మోసాన్ని 420 హామీలను ప్రజలకు వివరించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి
- కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవు
- అధికారం కోసం కాదు ప్రజల కోసమే పోరాటం చేస్తం

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 05(జనంసాక్షి) : ఆరు గ్యారంటీలు 420 హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి కోరారు. ఈ మేరకు ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బడే నాగజ్యోతి హాజరై స్థానిక సంస్థల ఎన్నికలపై మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

వార్త మెయిన్ 7లో

## అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



శాయంపేట, అక్టోబర్ 5 (జనం సాక్షి) : శాయంపేట మండల కేంద్రంలో,బీసీ కాలనీలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గత 22 నెలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో వ్యక్తికీ పడ్డ బాకీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ వచ్చే ,కాంగ్రెస్ నాయకుల నుండి వసూల్ చేయాలంటూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు ఇస్తూ, వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.... బి ఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడుసకాలంలో ఎరువులు అందించి,పండిన పంటను రైతు కొనుగోలు కేంద్రాలు పెట్టి వడ్ల కొనుగోలు చేయడం జరిగింది.

2



## మెజారిటీ స్థానాల్లో బిజెపి జయకేతనం

- ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 5 (జనం సాక్షి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో జయకేతనం ఎగరవేస్తారని సిర్పూర్ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానే పెల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన పలువురు బిజెపిలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

4

# ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దివంగత కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి 96 వ జయంతిని పురస్కరించుకుని జిల్లా మాల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో మాల సంక్షేమ సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ వెంకట స్వామి మాలలకు ఎన్నో హక్కులను సాధించి పెట్టారని, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. వెంకటస్వామిని గుడిసెల వెంకటస్వామి అని అంతరన్నారు. ఎందుకంటే అబిడ్స్ ఎదురుగా తాజ్ మహల్ హోటల్ ముందు ఉన్న గుడిసెల వారిని తొలగించవద్దని ఆనాడు ఉద్యమం చేయడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ తోడు నీడగా ఉండేవాడు. కార్మికులకు పనికి తగిన వేతనం ఇప్పించారని ,ఎస్సీ ఎస్టీలు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహించేటట్లుగా చూశారని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర, గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న , మాజీ అధ్యక్షులు సురం భగవాండ్లు , సీనియర్ నాయకులు సింగరి అశోక్ , అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర , రాళ్ల బండి శంకర్ , నాయకులు చిలుక పొచ్చన్న ,తొగరి ప్రకాష్,అయితే పొచ్చన్న,సంటీ, మల్లెల అశోక్,ఇందూరు రాములు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కాకా 96 వ జయంతి వేడుకలు



**మల్హర్, అక్టోబర్ 05(జనం సాక్షి)**కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి 96 వ జయంతి వేడుకలను ఆదివారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశికృష్ణ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు, కాకా అభిమానులు మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఘనంగా నిర్వహించారు. కాక చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు బండి రణదీర్ మాట్లాడారు. స్వర్గీయ కాకా అందించిన సేవలు మరువలేనివని ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహానేత అన్నారు.పేద ప్రజలందరికీ ఆ రోజుల్లోనే గుడిసెలు వేయించి వారికి నివాసం ఏర్పాటు చేసిన మహా నేత అని తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడిగా,సింగరేణి బాంధవుడిగా,కార్మిక పక్షపాతిగా వెంకటస్వామి అందజేసిన సేవలు మరువలేనివని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, కాకా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణేష్ వర్తక సంఘం అధ్యక్షులుగా గుర్రపు తిరుపతి



**చిట్యాల అక్టోబర్ 5 (జనంసాక్షి)**గణేష్ వర్తక సంఘం అధ్యక్షులుగా గుర్రపు తిరుపతిని ఆదివారం మండల కేంద్రంలో సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవాధ్య క్షులు గా తాటిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు క్యాతం రాజు, మైదం శ్రీకాంత్ ,ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్ ,సహాయ కార్యదర్శి వీణవంక శ్రీదేవి ,కోశాధికారి చిలగాని నాగరాజు ,ఆడిట్ సభ్యులు శృంగారపు రంగాచారి, సామల రమేష్, కార్యవర్గ సభ్యులు వల్లాల ప్రవీణ్, పట్టేం రాజు, కుమ్మరి నరేష్, ఉయ్యాల ,ముఖ్య సలహాదారులు కొక్కుల రాములు, పాంద్రాల వీరస్వామిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన గుర్రపు తిరుపతి మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల శ్రేయస్సుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఘనంగా కాకా జయంతి వేడుకలు

**నస్పూర్(జనంసాక్షి):**శ్రీరాంపూర్,నస్పూర్ పట్టణంలో కాక అబిమాని,వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా బిసీ సేల్ సెక్రటరీ బరపటి మారుతి ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించరు.శ్రీరాంపూర్ ఏరియా ఓసీపీ ప్రాంగణంలో వివిధ యూనియన్ నాయకులు,కార్మికులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.శ్రీరాంపూర్ లోని సాయి అందుల దృష్టి పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు.అనంతరం సీసీసీ కార్నర్ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు కాకా సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమలలో మంచిర్యాల జిల్లా యుత్ కాంగ్రెస్ సెక్రటరీ తోకల సురేష్ యాదవ్,ఇండ్ల కిరణ్,కుక్క తిరుపతి,లక్ష్మణ్,ప్రవీణ్, మహేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా పంచిక మహేష్ యాదవ్



**చిట్యాల అక్టోబర్ 5 ( జనంసాక్షి)** మండలంలోని కాల్వ పల్లీ గ్రామానికి చెందిన పంచికా మహేష్ యాదవ్ ను, యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు, రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ లు తెలిపారు, పంచిక మహేష్ యాదవ్ ,యాదవ జాతిని పటిష్టత కోసం నమ్మిన సిద్ధాంతం కోసం క్రమశిక్షణ గల యాదవ బిడ్డగా భూపాలపల్లి జిల్లా యాదవుల కోసం వారి సమస్యల కోసం ఎనలేని పోరాటాలు చేస్తారని యాదవుల కమ్యూనిటీ కోసం బలోపేతం చేస్తారని పంచీక మహేష్ యాదవ్ ను ఎన్నుకునట్లు తెలిపారు.నూతనంగా ఎన్నకైన మహేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతి కోసం సిద్ధాంతము పునరంకితంతో నీతి, నిజాయితీ క్రమశిక్షణ చిత్తశుద్ధితో పని చేస్తానని ,యాదవుల సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎనలేని పోరాటము చేస్తానని చెప్పారు. నాకు సహకరించిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాముల న్నకు, రాష్ట్ర అధ్యక్షులు దేవేంద్ర అన్నకు అలాగే రాష్ట్ర నాయకులు అందరికి ఇతర జిల్లా మండల నాయకులకి కృతజ్ఞతలు తెలియ జేసారు. అలాగే భూపాలపల్లి జయశంకర్ జిల్లా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దొంగల రాజేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నారు.

# ధర్మం , జాతీయత ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య.**

**చిట్యాల అక్టోబర్ 5(జనంసాక్షి)**ధర్మం, జాతీయత ఆర్ఎస్ఎస్ లక్ష్యమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ చిట్యాల ఖండ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వయం సేవకులు పద సంచలనం రూట్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు 1925 దసరా రోజున డాక్టర్ బలిరాం హెడ్గేవర్ దేశంలో ఐక్యత కోసం, వ్యక్తి నిర్మాణం కోసం స్థాపించ బడిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. ప్రపంచంలోనే ఒక సేవ హిందువులంతా ఐకమత్యంగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, మన దేశం ఇప్పుడు ప్రపంచంలోనే 4వ ఆర్థిక వ్యవస్థగా ఏర్పడింది . మన దేశంలో అల్లర్లు, కులాల పేరుతోనే చిచ్చుపెట్టాలనే చూస్తున్నారని, కావున ఇంటి లోపలే మన కులమని, గడప దాటితే మనమంతా హిందువులం అని హిందువుగా జీవించు హిందువుగా గర్వించు అని ,ఆనాడు స్వామి వివేకానంద మన దేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు .అప్పటినుండి ఇప్పటివరకు కూడా దేశం ఐకమత్యంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నదని, ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చిట్యాల ఖండ సంఘ చాల క్ కనుల లక్ష్మారెడ్డి, ఖండ కార్యవాహ కోడూరి రాజు, స్వయం సేవకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**శాయంపేట, అక్టోబర్ 5 (జనం సాక్షి)**శాయంపేట మండల కేంద్రంలో,బీసీ కాలనీలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గత 22 నెలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో వ్యక్తికీ పడ్డ బాకీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ వచ్చే ,కాంగ్రెస్ నాయకుల నుండి వసూల్ చేయాలంటూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డు ప్రజలకు ఇస్తూ, వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.... బి ఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడుసకాలంలో ఎరువులు అందించి,పండిన పంటను రైతు కొనుగోలు కేంద్రాలు పెట్టి వడ్ల కొనుగోలు చేయడం జరిగింది.కానీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి కేసీఆర్ పరిపాలన కంటే మేము అద్భుతంగా చేస్తామని మాకు అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలల్లోకి వెళ్ళి ఆరు గ్యారెంటీలు 420 హామీల కార్డు ఇచ్చి ప్రజలను అత్యాశకు గురి చేసి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడం జరిగింది.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా గ్యారెంటీలు అమలు చేయలేదు.రైతులకి ఇస్తామని చెప్పిన రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు పైగా రైతు రాజు చేస్తామని చెప్పి రైతులను రోడ్డు మీద నిలబెట్టారు అన్నారు.మహిళలకు ఇస్తామన్నా రూ. 2500/- ఇవ్వలేదు, వృద్దులకు, వితంతువులకి, వికలాంగులకి పెన్షన్స్ పెంచనులేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టిండు.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మాటలకు,ఆశపడ్డ మా మహిళా సోదరీమణులు బోల్తాపడ్డారు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారు అన్నారు .ఒక్కసారి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి చూస్తే కనిపిస్తుంది కేసీఆర్ చేసిన అప్పులు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల్లో చేసిన అప్పుల లెక్కలు కనిపిస్తున్నాయి కానీ రాష్ట్రంలో మాత్రం అభివృద్ధి సున్నా అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని ఈ సందర్భంగా కోరారు.శాయంపేట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పేదల పెన్నిధి ,కాక. 'కుటుంబం

# కాక జయంతి సందర్భంగా అన్నదానాలు



**కాటారం, అక్టోబర్ 5, ( జనం సాక్షి ) :** పెద్దపల్లి మాజీ ఎంపీ, మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి, పేదల పెన్నిధిగా పేరుగాంచిన స్వర్గీయ కాక అలియాస్ గడ్డం వెంకటస్వామి 96వ జయంతి సందర్భంగా పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పలు దఫాలుగా ప్రాతినిధ్యం వహించిన గడ్డం వెంకటస్వామి సేవలు అమూల్యమైనవని, వారిని నేటికీ ప్రజలు స్మరించుకుంటున్నారని నిర్వాహకులు చిర్ర మహేష్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు గుడిసెలు (ఇల్లు) ఉండాలని కాంక్షించిన గడ్డం వెంకటస్వామి ని గుడిసెల వెంకటస్వామి అని , కాకా అని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిలుచుకునేవారు. అప్పట్లో పెద్దపల్లి ఎంపీగా వెంకటస్వామి ఉండగా, మంథని శాసనసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేశారు. కాగా ఇప్పుడు కాక తనయులు డాక్టర్ వివేక్ చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచి, ప్రస్తుతం కార్మిక శాఖ మంత్రిగా ఉన్నారు. అలాగే మరో తనయుడు గడ్డం వినోద్ బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఉన్నారు. అలాగే వివేక్ తనయుడు, కాక మనుమడు పెద్దపెల్లి పార్లమెంటు సభ్యులుగా గడ్డం వంశీకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తుండగా... దుద్దిల్ల శ్రీపాద రావు తనయుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ తరపున మంథని శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ప్రస్తుతం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ సందర్భంగా జయంతి వేడుకలలో పాల్గొన్న పలువురు వక్తులు మాట్లాడుతూ ఆనాటి నుంచి నేటి వరకు పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం, మంథని శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ కు కంచుకోట గా గడ్డం, దుద్దిల్ల వారసులకు విడదీయరాని బంధం ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం , మహాదేవపూర్ లలో కాక జయంతి వేడుకలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

# బొక్క సుధీర్‌కు బొక్క కుటుంబ సభ్యుల సన్మానం



**భీమదేవరపల్లి:అక్టోబర్ 05(జనం సాక్షి)**గ్రూప్-1లో ఎంపీడీవోగా ఎంపికైన భీమదేవరపల్లి మండలంలోనిధర్మారం గ్రామానికి చెందిన బొక్క సుధీర్‌కు ఆదివారం బొక్క కుటుంబ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఇటీవల వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో సుధీర్ 437.50 మార్కులు సాధించి,రాష్ట్ర స్థాయిలో 993వ ర్యాంక్‌తో ఎంపీడీవో (మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్)గా ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 27న హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.సుధీర్ విజయవార్త తెలుసుకున్న ముచ్చర్ల,హాసన్‌పర్తి గ్రామాలకు చెందిన బొక్క వంశస్థులు ధర్మారం గ్రామానికి చేరుకొని ఆయనకు ఘన సన్మానం చేశారు.శాలువా కప్పి, కిరీటం పెట్టి సుధీర్‌ను సత్కరించారు. అనంతరం బొక్క వంశ సభ్యులు పరస్పరం పరిచయాలు చేసుకొని పూర్వ సంబంధాలను గుర్తు చేసుకున్నారు .ఈ సందర్భంగా బొక్క కిషన్,బొక్క కుమార్ (సివిల్ కాంట్రాక్టర్) మాట్లాడుతూ,బొక్క వంశానికి చెందిన సుధీర్ గ్రూప్-1లో ఎంపీడీవోగా ఎంపిక కావడం గర్వకారణం ఈ విజయంతో బొక్క వంశానికి మంచి పేరు తీసుకొచ్చాడు అని అన్నారు.ఇకపై బొక్క వంశస్థులు కలుపుగోలుగా ఐక్యతతో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,రిటైర్డ్ టీచర్ బొక్క రాజయ్య, ఉపాధ్యాయులు బొక్క అశోక్,బొక్క కిషన్ సివిల్ కాంట్రాక్టర్ బొక్క కుమార్,బొక్క వీరకుమార్,బొక్క రజనీకాంత్,బొక్క దావీద్,కొంకట వెంకటస్వామి, దుర్గయ్య,బొక్క సుధాకర్,జయ,

# తాటికొండలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 05 ( జనం సాక్షి ) :**స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థుల 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా సుమారు వంద మంది పూర్వ విద్యార్థులు తాము విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాల ఆవరణలో కలుసుకుని వారి గత స్మృతులను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. తమ చిన్ననాటి స్నేహితులతో ను,ఆనాటి ఉపాధ్యాయులతో వారి అనుభవాలను,తీపి జ్ఞాపకాల ను గుర్తుచేసుకొని ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భం గా వారితో పాటు చదువుకొని వివిధ కారణాలతో మరణించిన స్నేహితులకు శ్రద్ధాంజలి ఘటించి వారితో తమఅనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వారికి విద్యా బుద్ధులునేర్పిన ఆనాటి ఉపాధ్యాయులు ధర్మాచార్య లు, సుధాకర్, కుంబోజి రాములు, చంద్రశేఖర్, పద్మజ తో పాటు ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు పి వెంకటేశ్వ ర్లు,ప్రస్తుత ఉపాధ్యాయులు లింగమూర్తి,ఎం శ్రీనివాస్, సలావుద్దీన్, పి డి ప్రమోద్ రెడ్డి,రవిలను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులు ధర్మ చార్యులు, సుధాకర్, కొంబోజి రాములు,చంద్ర శేఖర్, పద్మజతో పాటు ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు పి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు లింగమూర్తి,ఎం శ్రీనివా స్, సలావుద్దీన్,పి డి ప్రమోద్ రెడ్డి,రవి, 2000- 2001 బ్యాచ్ కు చెందిన పూర్వవిద్యార్థులు నారబోయిన వెంకటరాజు, నూనెముంతల నాగరాజు, పందుగ శ్రీనివాస్ (ఎస్ఐ), ఏదునూరి సంపత్, చొక్కం బాలరాజు, ఘనపురం కుమారస్వామి, కావటి రాజు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాముచదువుకున్న పాఠశాలకు సుమారు ముప్పైవేల రూపాయలతో పాఠశాలకు నూతన ప్రధాన ద్వారం గేట్ చేయిస్తామని ప్రకటించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కొయ్యూరు ఎస్ఐ వడ్ల కొండ నరేష్



**మల్హర్, అక్టోబర్ 05(జనం సాక్షి)**మానేరు పరివాహక ప్రాంతమైన మాలహర్ రావు మండలంలోని తాడిచర్ల, మల్లారం, వాళ్లెం కుంట, కుంభంపల్లి, పివి నగర్, కొండంపేట, రావుపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, పశువుల కాపర్లు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్, ఎస్ఐ-2 రాజన్ కుమార్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడాతూ కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ గెట్లు తెరవడం సందర్భంగా మానేరు వాగులోకి చేపల వేటకు, మేకల కాపారులు, ప్రజలు ఎవరు మానేరు దారిదాపులోకి వెళ్ళారాదని సూచించారు.

# మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఎంపిక



**పెద్దవంగర అక్టోబర్ 05(జనం సాక్షి**)మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఎంపిక ఆదివారం మండల కేంద్రంలో మండల ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఎంపిక మండల అధ్యక్షుడుగా దేవసాని దామోదర్, ఉపాధ్యక్షుడు మంచిల్ల సురేష్,గౌరవ అధ్యక్షులు వెంకన్న, సభ్యులు రమేష్ గోపాల్ నాయక్ బొల్లు బీరన్న అనిల్, ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అధ్యక్షుడు మాట్లాడుతూ. ఈ అవకాశం ఇచ్చినందుకు మండల ప్రజలకు ఫెర్టిలైజర్ యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు..

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**శాయంపేట, అక్టోబర్ 5 (జనం సాక్షి)**శాయంపేట మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శానం పరమేశ్వర్ తండ్రి శానం శంకరయ్య మరణించగా పార్థివా దేహానికి పూల మాల వేసి నివాళులార్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి . అనంతరంపత్తిపాక గ్రామానికి చెందిన,హెడ్ కానిస్టేబుల్ ఆకులగ్రామానికి చెందినదైనంపల్లి మహేష్ , మందా రిపేట గ్రామానికి చెందిన కేతిపెల్లి రమాదేవి, గోనెల సమ్మయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**ఏటూరునాగారం,అక్టోబర్ 05(జనంసాక్షి).**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, మండల వ్యాప్తంగా కాంగ్రెస్ బాకీ కార్డులను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేస్తున్నారు. పంపిణీ సమయంలో జనాల నుండి విశేష స్పందన లభిస్తుంది. కాంగ్రెస్ చేసిన మోసాలను బాకీ కార్డులు చూపించి ఎండగడుతాం అని మండల ప్రజలు అంటున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, ములుగు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి భాస శరత్, ఆకునూరి విశ్వంత్ రాము, కమ్మరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలి

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



**చిట్యాల అక్టోబర్ 5 ( జనంసాక్షి)**ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక ఎన్నికలలో ఎండగట్టాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని చల్లగరిగ, జూకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పాల్గొని కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల కాలంలో రైతులకు, తెలంగాణ ప్రజానీకానికి బాకీ పడ్డ రూపాయలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను స్థానిక ఎన్నికలలో ఓడించి, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 05 (జనంసాక్షి):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాకా వెంకటస్వామి అని మున్సిపల్ కమిషనర్ రాజు, కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాకా 96 వ జయంతి సందర్భంగా మున్సిపల్, కాంగ్రెస్ కార్యాలయం, రామాలయం చౌరస్తాలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వివేక్ యువ సేన అధ్వర్యంలో డప్పు కళాకారులకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సింగరేణిలో కార్మికులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయడానికి కాకా ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. పేదలకు గూడు కల్పించడానికి గుడిసెలు వేసి గుడిసెల వెంకటస్వామిగా పేరు పేరు పొందారన్నారు. ఆయన ఆశయ సాధనకు నేటితరం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి, గాండ్ల సమ్మయ్య, మహిళా నాయకురాలు పార్వతీ విజయ, నాయకులు, యువ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నెన్నెలలో కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు




**బెల్లంపల్లి, అక్టోబర్ 5, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాకా వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అన్నదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాల కోసం పోరాడి గుడిసెల వెంకటస్వామిగా పేదల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడు కాకా వెంకటస్వామి అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వాలతో పోరాడి సింగరేణి సంస్థలో కార్మికులకు పెన్షన్ విధానం తెచ్చిన ఘనత, సింగరేణి సంస్థ నష్టాల్లో ఉన్నప్పుడు సింగరేణి సంస్థను నష్టాల బారి నుంచి కాపాడిన నాయకుడు కాకా వెంకటస్వామి అన్నారు. దళితుల జీవితాల్లో నింపిన మహా నాయకుడు మన మధ్య లేకపోవడం బాధాకరం అని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మెజారిటీ స్థానాల్లో బిజెపి జయ కేతనం

### ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 5 (జనం సాక్షి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులు మెజార్టీ స్థానాల్లో జయకేతనం ఎగరవేస్తారని సిర్పూర్ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానే పెల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన పలువురు బిజెపిలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎంపీటీసీ ,జడ్పిటిసి, సర్పంచుల ఎన్నికల్లో ప్రజల్లో పలుకుబడి ఉండి గెలిచే అవకాశాలున్న వారికే టికెట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పార్టీలు చేరిన వారిలో డబ్బా గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ , బిఆర్ఎస్ నాయకులు లెండ్ గురే రాజారాం తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకా జయంతి వేడుకలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 5, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులు కాకా వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ ఏరియాలో గల కాకా వెంకటస్వామి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ కార్యాలయం వద్ద అన్నదానం చేపట్టారు. కాకా సేవా సమితి ఆధ్వర్యంలో కాంటా చౌరస్తా వద్ద నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అభ్యున్నతికి కాకా చేసిన కృషి ఎన్నటికీ మరువలేనిది అన్నారు. మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామికి సింగరేణి సంస్థకు, కార్మిక వర్గానికి విడదీయలేని అనుబంధం ఉన్నదని అన్నారు. 1994-96 సంవత్సరంలో సింగరేణి సంస్థ బిఐఎఫ్ఆర్ లోకి వెళ్ళినపుడు సింగరేణి సంస్థను కాపాడేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని అన్నారు. నష్టాల ఊబిలో ఉన్న సింగరేణి సంస్థను కాపాడేందుకు, కార్మికుల జీవితాలు రోడ్డున పడకుండా ఆయన ప్రణాళిక బద్ధంగా పని చేసి అప్పటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సింగరేణి సంస్థకు దాదాపు 500 కోట్లకు పైగా ప్రత్యేక మానిటోరియం ఇప్పించి లక్ష మందికి పైగా ఉన్న సింగరేణి ఉద్యోగులకు భద్రత కల్పించారని అన్నారు. చెన్నూరు నియోజిక వర్గంలోని జైపూర్ లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పై ఒత్తిడి తెచ్చి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయించిన ఘనత కాకాదే అన్నారు. పెద్దపల్లి ఎంపీగా 7 సార్లు తన విజయానికి కృషి చేసిన తన పార్లమెంట్ పరిధిలో అధిక శాతం ఉన్న సింగరేణి ఉద్యోగులకు, కోల్ ఇండియా బొగ్గు గని కార్మికులకు 3 వ బెనిఫిట్ గా కోల్ మైన్స్ పెన్షన్ పథకం ఉండాలని కేంద్ర ప్రభుత్వంతో కోట్లాడి కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 లో అగ్రిమెంట్ చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కాకా వెంకటస్వామి మరణం యావత్ కార్మిక వర్గానికి తీరని లోటని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవడమే కాంగ్రెస్,బిఆర్ ఎస్ పార్టీల లక్ష్యం



**గూడూరు,అక్టోబర్05(జనంసాక్షి):**ప్రజలను మాయ మాటలతో మోసం చేసి ఓట్లను దండుకోవడమే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల లక్ష్యమని సిపిఐఎం న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.ఆదివారం గూడూరు మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో గజ్జి లింగన్న అధ్యక్షతన జరిగిన ఎన్నికల జనరల్ బాడీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా గౌని ఐలయ్య హాజరై మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దోపిడివర్గ, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి, చిత్తశుద్ధి కలిగిన ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ అని,ప్రజలను ప్రలోవబెట్టి ఓట్లను దండుకొని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన వాళ్లు, నేడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే హామీలతో ముందుకు వస్తున్నారని,వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ఎన్నో త్యాగాలు చేసి ఆదివాసి పేద ప్రజలకు లక్షలాది ఎకరాలు భూములు సాధించి పెడితే,ఆ భూములను గుంజుకొని బ్రతుకు లేకుండా చేసిన పార్టీ ఒకవైపు,ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ మరోవైపు ఓట్ల కోసం వస్తున్నాయని,వారు చెప్పే మాటలు నమ్మి మరొకసారి మోసపోవద్దని వారు అన్నారు.మోసం చేసి ఓట్లను దండుకోవడమే తప్ప,పదవులు పొందటమే తప్ప పేద ప్రజల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదని వారు విమర్శించారు. నిస్వార్థంగా,ప్రజల గొంతుగా ఉన్న న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించి,ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, వారిని గెలిపించుటకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించి, మీయొక్క ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఇడంపాక శ్రీశైలం,కొటెం అచ్చన్న,జోగ వీరస్వామి,ఒర్రే వెంకన్న,రజిత,కోటెం రామనాథం,నూకల ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్ల గుడుంబా పట్టివేత

**శాయంపేట, అక్టోబర్ 5 (జనం సాక్షి)**
శాయంపేట మండలంలోని గంగిరేణి గూడెం గ్రామంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా బానోతు శోభన్ గుడుంబా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే ఆచటికి వెళ్లి చూడగా వారింట్లో గుడుంబా అమ్ముతూ కనిపించగా, వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్సై పరమేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పరమేశ్వర్ గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల ప్రజలను హెచ్చరించడం జరిగింది.



## కోటగుళ్ళు, ఆంజనేయ స్వామి దేవాలయంలో

### భూపాలపల్లి సిఐ పూజలు



**గణపురం, అక్టోబర్ 05(జనం సాక్షి )**గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వ రాలయం కోటగుళ్లు, శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు, జూలపల్లి నాగరాజు లు సిఐని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శాలువాలు ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మల్హర్,అక్టోబర్05(జనంసాక్షి)**మండలం లోని అన్సన్ పల్లి ఎస్సి కాలనీకి చెందిన బూడిద రామయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబాన్ని అన్సన్ పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు పరామర్శించారు. వారికి భరోసా ఇస్తూ వారి వంతుగా నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాల రాజేందర్,పుట్టపాక శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సజల సారయ్య,బానోత్ సమ్మయ్య, సమ్మయ్య,శంకర్,కే శంకర్,ముత్యాల రాంబాబు,కార్ల శ్రీకాంత్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వొకేషనల్ విద్యార్థుల స్కాలర్షిప్ మంజూరు చేయాలి



**జనం సాక్షి నెక్కొండ** నెక్కొండ మండల కేంద్రంలోని2022-23,2023-24,2024-25, ఈ సంవత్సరం ఇప్పటివరకు,బి.ఏ. ఎస్ విద్యార్థిని విద్యార్థుల స్కాలర్షిప్స్ మంజూరు చేయలేదు. గత మూడు సంవత్సరముల నుండి ఎలాంటి స్కాలర్షిప్ మంజూరు చేయకున్నా విద్యార్థినీ విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా అనేక రకాల అప్పులు చేస్తూ, బ్యాంకులలో బంగారం తాకట్టు పెట్టి భవన అద్దెలు కట్టుకుంటూ విద్య, వసతి,భోజనము, విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది.అంతేకాకుండా బట్టలు, పుస్తకాలు వివిధ స్టేషనరీ సంబంధించినటువంటి యొక్క సామాగ్రి అందించడం జరిగింది. ఇంతవరకు అనేక ఆర్థిక ఇబ్బందులతో నడిపించడం జరిగింది. ఈ స్కాలర్షిప్స్ మంజూరు కాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులని భరించలేక ఒకరిద్దరూ కరస్పాండెంట్లు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. భవన అద్దెలు చెల్లి చెల్లించకపోవడం వలన భవన యజమానులు పాఠశాలకు తాళాలు వేయటం జరిగింది. ఇలా కొన్ని పాఠశాలలు మూతపడినవి.ఈ విషయంపై అనేకసార్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, ఎస్సీ, ఎస్టి, మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కి, అనేకసార్లు విన్నవించడం జరిగింది. అంతేకాకుండా ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లకు, డి టి డబ్ల్యూ ఓ మరియు డి ఎస్ డి ఓ, లకు మా బాధలను విన్నవించుకోవడం జరిగింది. అయినా కూడా మా సమస్యను ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదు, అందువలన మేము, బి ఏ ఎస్ విద్యార్థులకు సౌకర్యం కల్పించేటువంటి ఆర్థిక స్తోమత మా యందు ఇక లేదు అని అధికారులకు బి ఏ ఎస్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు లెటర్ ల ద్వారా వాట్సాప్ మెసేజ్ ల ద్వారా దసరా సెలవులకు ముందే తెలియజేయడం జరిగింది. కావున ది.06-10-2025 నుండి, బి ఏ ఎస్ విద్యార్థిని విద్యార్థులను పాఠశాలకు అనుమతించడం లేదు అని బి ఏ ఎస్ పాఠశాలల మేనేజ్మెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన సలహాదారుడు వరంగల్ జిల్లా, టిఆర్ఎస్ ఏంఏ అధ్యక్షులు అయినా, చల్లా నాగార్జున రెడ్డి, ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి




**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 05 ( జనం సాక్షి )** :స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిగ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, అభ్యర్థులను మీరే ఎంపిక చేయాలి, మీరే గెలిపించాలని మాజీఉ పముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలం నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛాయుత వాతావరణం ఎక్కువగా ఉంటుందని,అందుకే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి బలంగా ఉందని అన్నారు. నియోజకవ ర్గంలో దాదాపు250మంది ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబోతున్నారని అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గెలిచే అభ్యర్థులకే అవకాశాలు వస్తాయని సూచించారు. 100 శాతం ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలు గెలుస్తామని, 95శాతం సర్పంచ్ స్థానాలను మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మనందరి ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి అని అన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడు తూ మనందరి లక్ష్యం కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఒక్కటే నని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు గత 10ఏళ్లుగా కడుపు కట్టుకొని పని చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మిమ్ములను గెలిపించే బాధ్యత మాదేనని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజక వర్గంలో 1000కోట్ల అభివృద్ధి జరగలేదని అది ఒక్క కడియం శ్రీహరి గారికే మాత్రమే సాధ్యం అయిందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ జనగామజిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గెలిచే అభ్యర్థుల ను ఎంపిక చేసి ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేద్దామని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభి వృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతిని ధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# బొట్ల రాకేష్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్ హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం మాస్ లైన్ పార్టీకి,విప్లవోద్యమానికి తీరని లోటని సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు చిన్న చంద్రన్న, గడ్డం సదానందం,ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో కామ్రేడ్ బొట్ల రాకేష్ భౌతిక కాయం పై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. అనంతరం సంతాప సభ మాస్ లైన్ వరంగల్ డివిజన్ సహాయ కార్యదర్శి అర్షం అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొట్ల రాకేష్ విద్యార్థి దశను ఉండే విప్లవోద్యమంలో భాగస్వామ్యం అయ్యాడని, ములుగు, భూపాలపల్లి, ఆత్మకూరు, వరంగల్ ప్రాంతాల్లోని ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించాడని అన్నారు. విప్లవోద్యమం లో 12 సంవత్సరాలు అజ్ఞాత జీవితం కొనసాగిస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అనేక చిత్రహింసలను పెట్టినా విప్లవోద్యమాన్ని వీడకుండా చివరి వరకు ప్రజల కోసమే పనిచేసిన కామ్రేడ్ బొట్ల రాకేష్ అని అన్నారు. దేశంలో ప్రస్తుత నిర్దిష్ట పరిస్థితులకు మాస్ లైన్ పార్టీ రాజకీయాలే విప్లవోద్యమ అభివృద్ధికి తోడ్పడతాయని విశ్వసించి మాస్ లైన్ పార్టీలో కొనసాగాడని తెలిపారు. ప్రస్తుతం దేశంలో కుల మతోన్మాద ఫాసిస్ట్ విధానాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలను సంఘటితం చేసి సమ సమాజ స్థాపన కోసం విప్లవ పోరాటాలను ఉధృతం చేయాల్సిన తరుణంలో కామ్రేడ్ బొట్ల రాకేష్ మరణ విప్లవోద్యమానికి పూడ్చలేని లోటు అని వారు తెలిపారు. కామ్రేడ్ బొట్ల రాకేష్ మరణాన్ని చింతిస్తూ వివిధ విప్లవ పార్టీ నాయకులు, విప్లవ సానుభూతిపరులు, ప్రజాస్వామిక వాదులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాకేష్ భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించారు. బొట్ల రాకేష్ అంతిమయాత్రలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, పిడిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, పిడిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్, వరంగల్ డివిజన్ నాయకులు మైదం పాణి, రమేష్, కత్తుల కొమరయ్య, ధార లింగన్న, సాబిరికానీ మోహన్, అర్షం సుధాకర్, విజేందర్,చిలువేరు ప్రతాప్ , ఆటో యూనియన్ నాయకులు అయోధ్య,ఉద్యమ సహచారులు ,విప్లవాభిమానులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ఎంపీ కాకా వెంకటస్వామి 96వ జన్మదిన వేడుకలు



**మహదేవపూర్: అక్టోబర్ 5 (జనంసాక్షి),** స్వర్గీయ మాజీ ఎంపీ కాకా వెంకటస్వామి 96వ జన్మదిన వేడుకలను మహదేవపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మాలమహానాడు భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు శేఖర్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎంపీకాక వెంకట స్వామి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు మెరుగు పెద్ద సమ్మయ్య మెరుగు మల్లయ్య. తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు నరసింహ స్వామి. అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల వెంకటేశ్వర్లు మాల మహానాడు సీనియర్ నాయకులు రేవెల్లి రాజశేఖర్. లోకుల రాకేష్. మెరుగు నవీన్ మెరుగు రవీందర్ .దాసరి రంజిత్. తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుండాలి

## కుటుంబ ప్రబోధన్ విభాగ్ సంయోజక్ లక్ష్మణ సుధాకర్



**ఆత్మకూరు, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** దేశ రక్షణలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ముందుండాలని కుటుంబ ప్రబోధన్ విభాగ్ సంయోజక్ లక్ష్మణ సుధాకర్ అన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలోనీ పురవీధులలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆత్మకూరు ఖండ పథ సంచలన్ కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వయం సేవకులకు గ్రామంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మణ సుధాకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగి 100 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఈ ఉత్సవాలు భాగంగా పథ సంచలన్ నిర్వహించుకోవడం సంతోషదాయకం అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ సంఘం చెప్పిన విధంగా సామాజిక సమరసతను పాటించాలని అలాగే పౌర విధులను బాధ్యతగా అనుసరించాలని అన్నారు. భారతీయ కుటుంబ విలువలు గొప్పవని ప్రతి ఒక్కరూ కుటుంబ విలువలను కాపాడాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి చోట మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ సంఘటితం కోసం ప్రతి గ్రామంలో శాఖ నడపాలని అన్నారు. శాఖలో నడపడం ద్వారానే అనుకున్న లక్ష్యాన్ని చేరుతామని అన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఖండ కార్యవాహ కందకట్ల విజయ్ కుమార్, జిల్లా సహకార్యవాహ ఉప్పునూతుల శంకర్, చంద్రమౌళి, అంశాలు, శ్రావణ్, రాజేష్, ప్రదీప్, రాజు, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, శివ ప్రసాద్ , కపిల్, రంజిత్,సాయి సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నుండి జడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న మందపురం సతీష్



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 05 ( జనం సాక్షి )** :రాబోయే జడ్పిటిసి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేయడానికి మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన గోపా యువజనవిభాగపు జనగామ జిల్లా అధ్యక్షుడు,ప్రైవేట్ లెక్చరర్ మందాపురం సతీష్ గౌడ్ జడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లు తన అనుచరులు తెలిపారు. మందపురం సతీష్ ఇప్పగూడెంలో సెకండరీ విద్యను పూర్తి చేసుకొని.ఇంటర్ ఘనాపూర్ లో ప్రభు త్వ కళాశాలలో,డిగ్రీ లో బిఏ కాకతీయ యూనివర్సిటీ ఎంఏ నాగార్జున యూనివర్సిటీ లో పూర్తి చేసి ఏమను తర్వాత అనేక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పని చేస్తూనే సంఘ్ లో ఒక భాగమైన జనహిత ఏకల్ విద్యాలయాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర (క్షేత్ర) ట్రైనింగ్ ఇంచార్జ్ 2005 నుండి 2012 వరకు పని చేశాను.ఆతర్వాత 2012 నుండి పాలకుర్తి పోతన కాలేజీ లో అధ్యాపక (లెక్చరర్ ) విధులు నిర్వర్తిస్తూ ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో పనిచేశారు. మొన్న బెస్ట్ లెక్చరర్ అవార్డు తీసుకున్నాను.గతంలో బిజెపి మండ ల ప్రధాన కార్యదర్శిగా,ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్టేషన్ ఘన పూర్ ఇంచార్జ్ గా, ఎమ్మెల్యేగా పోటీ చేసిన డాక్టర్ విజయరామారావుకి రూట్ మ్యాప్ ఇంచార్జ్ గా,ఆఫీస్ బేరర్ గా కూడా పని చేశారు. బిజెపి పార్టీలో అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.పార్టీకి విధేయుడు గా ఉన్నారు. 2019 లో కరోనా టైం లో సామాజిక స్పృహతో దాతల ద్వారా నిధులు సేకరించి అనేక సేవ కార్యక్రమాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలో చేశారు. స్వగ్రామం అయినా ఇప్పగూడెం లో ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలలో పాలుపంచుకుం టున్నారు. యువ నాయకుడు గా విద్యావంతుడిగా, సామాజిక స్పృహ కలిగి ఓ సామాన్య వ్యక్తిగా, ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్య ల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా ప్రజలకు సేవ పోటీ చేయాలనీ అనుకుం టున్నారు. అధిష్టానం అవకాశం కల్పిస్తే ప్రజలకు అన్ని విధాల సేవలందిస్తానని అంటున్నారుయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు.

# బొట్ల రాకేష్ మరణం అంబేద్కర్‌వాదులకు తీరని లోటు

- అందరికీ సమాన అవకాశాలు కుల నిర్మూలన కొరకు పాటుపడే వారు...
- ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి.....




**ఆత్మకూరు, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** ఆదివారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడు గ్రామంలో బోట్ల రాకేష్ మరణించినందున రాకేష్ పార్థివ దేహానికి పూలమాలవేసి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపి మృతుడి శవయాత్రలో పాల్గొన్న ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ మైదం రవి మాట్లాడుతూ" రాకేష్ మరణం ధర్మసమాజ్ పార్టీకి అంబేద్కర్ వాదులకు తీరనిలోటు "అన్నారు. అంబేద్కర్ వాదం బలపడాలని పాటుపడేవారు అన్నారు. అంబేద్కర్ కోరుకున్న కుల నిర్మూలన జరగాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సమాన అవకాశాలు రాజకీయంలోనైనా ప్రభుత్వ పథకాలలోనైన సమాన అవకాశాలు రావాలని రాకేష్ తాపత్రయపడే వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ సభ్యులు బరుపట్ల అయోధ్య, అంబేద్కర్ వాది పాత్రికేయులు పెరుమాండ్ల శ్రీనివాస్, జి ఎం పి ఎస్ మాజీ అధ్యక్షులు గేయ రచయిత గాయకులు కాడబోయిన మొగిలి, పసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కడెం, అక్టోబర్ 5(జనం సాక్షి) :** కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుర్గం రాజేష్ వాళ్ల కుమార్తె ప్రణతి జన్మదిన సందర్భంగా ఆదివారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ జన్మదిన కార్యక్రమ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. తదుపరి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజేష్ దంపతులు లహరిక బంధువులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 05 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనాపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో తాటికొండ చిరంజీవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ ఆదివారంరోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి50 కిలోల బియ్యం అంద చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యుడు సింగ పురం రమేష్ కుమార్, చింత తిరుపతి, నీరటి రత్నాక ర్, గట్టు చిరంజీవి,గట్టు మురళి, చింత లింగయ్య, చింత మొగిలి, తాటికొండ బాలకృష్ణ, కుటుంబ సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిజెపి నాయకులు

**గణపురం,అక్టోబర్ 05 (జనం సాక్షి):** మండలం కేంద్రంలోని పసునూటి సౌమ్య శంకర్ ల కుమార్తె అక్షయ నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుక కార్యక్రమానికి హాజరైన బిజెపి నాయకులు చిన్నారి అక్షయను ఆదివారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గణపురం మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు మండల ఉపాధ్యక్షులు డాకూరి కృష్ణారెడ్డి బూత్ అధ్యక్షులు రేపాక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

**మహదేవపూర్, అక్టోబర్ 5 (జనంసాక్షి) :** మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మేషనేని మాధవరావు మృతి చెందగాఆయన దశదిన కర్మ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు. సింగిల్ విండో చైర్మన్ చల్లాతిరుపతిరెడ్డి హాజరై మృతుని చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్. సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి.బయ్యారం శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బాకీ కార్డుతో కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి
- బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి




**మల్లంపల్లి అక్టోబర్ 06 (జనం సాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు . మల్లంపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనువాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్.అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసింది.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. ఎన్నికలు ఏవైనా బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాకీ పడ్డ గ్యారంటీ కార్డులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన కార్డులను పంపిణీ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, కోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, భూక్య జంపన్న, ఊర విష్ణువర్ధన్ రెడ్డి, జన్నారపు శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, గుగులోత్ రాములు, టౌన్ ప్రెసిడెంట్, శ్రీధర సంతోష్, దొంతిరాల రవీందర్, మహమ్మద్ అంకుస్, నక్క కుమార స్వామి, గుగులోత్ అనిల్, మండల యూత్ అధ్యక్షులు మొగ్రిరాజు యాదవ్, మమ్మద్ చోటేమియా, రేణిగుంట్ల సురేష్, యాకూబ్ పాషా, భూక్య దేవేందర్, చింతనిప్పుల రఘు, గండికోట రాములు, రాచర్ల రాజకుమార్, రాజు, మద్దెబోయిన ప్రభాకర్, ఇమ్మడి సమ్మయ్య, మహమ్మద్ రంజాన్, మోత్కూరి రాజ్ కుమార్, రమేష్, పసుల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మకు నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 5 (జనంసాక్షి) :** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ(88)కు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు నివాళు లర్పించారు. దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మరణించగా ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో ఆమె మృతదేహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను పరమార్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరమర్శించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్ సాదు కొమురారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, దొంతి బాబు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, రూపిక శ్రావణ్ కుమార్, బండి హరీష్, పలు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ఆత్మకూర్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం రోజు పెద్దాపురం మాజీ సర్పంచ్ శివాజీ కుమారు డు హరీష్ నూతన గృహ ప్రవేశం నాకు హాజరై ఆశీర్వదించినారు.ఎమ్మెల్యే తో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక-రాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాజస్వామి, అలువాల రవి, ముద్దం కృష్ణంరాజు, కమల్, కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బీజేపీ నేతల పరామర్శ



**గణపురం, అక్టోబర్ 05 (జనం సాక్షి) :** మండలంలో పలువురు మృతుల కుటుంబాలను ఆదివారం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో పరామర్శించారు.ఇటీవల గణపురం మండల కేంద్రానికి చెందిన దొంతు రమేష్, ధర్మరావు పేట గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి చెల్పూర్ గ్రామానికి చెందిన బిరెల్లి సమ్మక్క కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారికీ ఆర్థిక సాయం తో పాటు బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అరుణ మండల ఉపాధ్యక్షులు డాకూరి కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షులు రేపాక సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై గేదె మృతి

**కాటారం సెప్టెంబర్ 5( జనం సాక్షి ) :** కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన నాగుల రాజయ్య అనే రైతుకి చెందిన గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది.మేత కోసం చుట్టు పక్క పరిసర ప్రాంతానికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపాడు. నిరుపేదనైన తనకు గేదె ఇచ్చే పాలతో జీవనోపాధి పొందుతున్నారని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.